# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 28 మే, 2024 | పేజీలు : 04


## ఎరువుల దుకాణాలపై దాడులు



**ప్రజాపక్షం / మెట్ పల్లిః** పట్టణం ఎరువుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారులు, పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. రిజిస్టర్ లను తనిఖీ చేసారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎరువుల, విత్తనాల దుకాణదారులు ప్రతి విక్రయానికి రైతుకు రశీదు ఇవ్వాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలను విక్రయించాలన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ చిరంజీవి, మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ, సిబ్బంది భూమేశ్వర్, సాగర్, పాల్గొన్నారు.

# నకిలీ,కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు..

### నకిలీ విత్తనాల కట్టడికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులకు నకిలీ, కల్తీ విత్తనాల, నిషేధిత హెచ్ టి కాటన్ విత్తనాలను తనిఖీలలో గుర్తించడం కోసం పాటించే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(SOP) పై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి పోలీస్ అధికారులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనలు సలహాలు నిబంధనలకు అనుగుణంగా డీలర్లు విత్తనాలు విక్రయించాలి. విత్తన డీలర్లు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన ,ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం విత్తనాలు అమ్మిన, నకిలీ విత్తనాలు అమ్మిన, నిల్వచేసిన రవాణా చేసిన, నకిలీ దందా చేస్తున్నట్లు తెలిసిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విత్తనాల ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించాలి అధికారులకు తెలిపారు. విత్తన దుకాణాలను, గోదాములను, తయారీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో లైసెన్స్ ఉందా లేదా, ఉంటె ఫారం –B లేదా ఫారం C (రేనివాల్ ) చెక్ చేయాలి, సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఇచ్చిన ఆతరైజేషన్ సర్టిఫికెట్ ఉన్నదా లేదా చెక్ చేయాలి. సీడ్స్ లైసెన్స్ మరియు దాని వ్యాలిడిటీని చెక్ చేయాలి, ధరల పట్టికను, బిల్స్ మరియు స్టాక్ రిజిస్టర్ లో హోల్ సేల్ మరియు రిటైల్ సీడ్ స్టాక్, ఇన్ వాయిస్, డెలివరీ చలాన్స్, స్టాక్ వివరాలు, ఉన్న స్టాక్ వివరాలు బుక్ బ్యాలెన్స్ తో సరిపోతున్నాయా లేదా చెక్ చేయాలి. ప్యాకింగ్ సరిగా ఉందా లేదా టాగ్స్, లేబుల్స్ యూస్ చేస్తున్నారా లేదా, సీడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్పైర్ కు సంబంధించిన కంపెనీ వివరాలు, డేట్స్ చెక్ చేయాలి. అనుమానస్పదంగా ఏవైనా విత్తనాలు గుర్తించినట్లయితే సంబంధిత MAO తో విత్తనాలను ల్యాబ్ టెస్టింగ్ కి పంపించాలి. కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాలు పురుగు మందులకు సంబంధించి రైతులు డీలర్ల నుంచి రసీదులు ఇస్తున్నారా లేదా చెక్ చేయాలి .పాకెట్స్ పై సర్టిఫైడ్ అథారిటీ లేబిల్ మార్క్ ఉందా లేదా చెక్ చేయాలి ,రికార్డ్స్ లలో స్టాక్ డీటెయిల్స్ నమోదు చెక్ చేయాలి అని సూచించారు .నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేయాలనీ తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు., అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంచి తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, కమీషనరేట్ పరిధిలోని సీఐ, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు



### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఓట్ల లెక్కింపులో భాగంగా విధులు నిర్వహించే సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శంగా నిర్వహిస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని తన చాంబర్లో ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు కొరకు సరిపడ సిబ్బంది కేటాయింపు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి, ఎన్ఐసి ర్యాండమైజేషన్ సాఫ్వేర్ ద్వారా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 28న జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో కేటాయించిన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల సూపరిండెంట్ మధుకర్, ఎన్ఐసి ఇంఛార్జ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జడ్జిలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని సోమవారం తన చాంబర్‌లో ఉమ్మడి జిల్లాలోని పలువురు జడ్జిలు మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 9 మంది జడ్జిలు విధుల్లో భాగంగా శిక్షణ తీసుకుంటున్నారు. సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన జడ్జిలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఈవీఎం గోదాము పరిశీలన**

కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను భద్రపరిచేందుకు గోదాంలో గదులను పర్యవేక్షించారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈవీఎంలను భద్రపరిచేందుకు అనుకూలంగా ఉన్న గదులను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈవీఎంల నోడల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, సూపరిండెంట్ శ్రీవాణి, తదితరులున్నారు.



# ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సంబరాలు, విజయోత్సవ సభ




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** బీడీ పరిశ్రమలో పని చేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన బీడీలు చుట్టే కార్మికులు బీడీ,ప్యాకర్స్ కు నెలసరి ఉద్యోగులు గంపబట్టి వారికి వేతనాలు పెరగడంతో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని సోఫినగర్ లో గల బీడీ ఫ్యాక్టరీ ముందు టపాకాయలు పేలుస్తూ సంబరాలు జరుప్పుకున్నారు. అనంతరం,విజయోత్సవ సభ జరిగింది,ప్యాకింగ్ జిల్లా కార్యదర్శి కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా చర్చలో పాల్గొన్న తెలంగాణ ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రాజన్నకు సాల్వతో సన్మానం,కార్యక్రమం నిర్వహించిడం జరిగింది. బీడీ పరిశ్రమలో జీవన భృతి రాని కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జీవన భృతి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని లేని ఎడలో త్వరలో ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.పెరిగిన వేతనాలు మే నెల నుంచి అమలు జరుపబడతాయని 1000 బీడీకి రూ.4.25 పైసలు,బీడి ప్యాకర్లకు నెలకు,రూ3650 రూపాయలు నెలసరి ఉద్యోగులకు రూ1700 రూపాయలు పెరిగినట్లు పెరిగిన వేతనాలు తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మందికి అమలు జరుగుతాయని,ఈ అగ్రిమెంటు 2026 సంవత్సరం వరకు అమల్లో ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కే.లక్ష్మి గంగామణి పాల్గొన్నారు.

# అధికారులకు బర్డ్ ఫీడర్ అందజేత




**ప్రజాపక్షం/బోథ్ :** వేసవి లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు పక్షులకు నీరు,ఆహారం గూడు ఏర్పాటు చేయాలని వచ్చేది వర్షాకాలం కావున ప్రతి ఒక్కరు వివిధ కార్యాలయాలతో పాటు ఇండ్ల వద్ద ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలనే ఉద్దేశ్యంతో సోమవారం బోథ్ కు చెందిన జక్కుల వెంకటేష్ జిల్లా అధికారులను కలిసి బర్డ్ ఫీడర్‌లను అందజేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఓ, డిఈఓ లకు బర్డ్ ఫీడర్‌లను ఆయన అందజేశారు. ఆయన వెంట ఆయన కూతురు శ్రీహరిని ఉన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌లను పంపిణీ చేయండి..కలెక్టర్ కు వినతి పత్రం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** జిల్లా కేంద్రంలోని అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు డబుల్ బెడ్ రూం లను పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందించుకుని అధికారులు సహకరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.అర్హుత కలిగి ఉన్న తమకు డబుల్ బెడ్ రూములు లభించకపోవడంతో వేలాది రూపాయలు అద్దెల రూపంలో చెల్లించి ఆర్థికంగా,మానసికంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో కూడా డబుల్ బెడ్ రూంల కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హుత ఉన్న తమను కాదని అనర్హులెందరికో డబుల్ బెడ్ రూంలను పంపిణీ చేయడం జరిగిందని వాపోయారు.ఈ కార్యక్రమంలో సీపీఎం(ఎల్) జిల్లా కార్యదర్శి సయ్యద్ మహమూద్,వికలాంగుల జిల్లా అధ్యక్షులు సట్టి సాయన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా కౌఆర్డినేటర్ రవి,కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే.సంజీవ్,ఏ.దత్తు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతోనే నకిలీ పత్తి విత్తనాలు



**ప్రజాపక్షం/ఇచ్చోడ :** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతోనే వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేశ్ ఆరోపించారు. సోమవారం స్థానిక ఎంఆర్‌పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కనీస అనుభ వం లేకున్న అడ్డగోలుగా అక్రమంగా అనుమతులు ఇస్తున్నారని పేర్కొన్నారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తూ ఇటీవల దొరికిన సమా అశోక్ రెడ్డి, రాజేంధర్‌లపై పీడీ యాక్టు కేసులను నమోదు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కలిసి ప్రతి రోజు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలనీ తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాశ్, మండల అధ్యక్షులు చిట్టి రవి, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్, దుబాక చందు, రాజేశ్వర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో దర్జాగా ఇసుక దందా



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గోదావరి తీర ప్రాంత గ్రామాలలో అక్రమంగా గోదావరిలో ఇసుక దందా దర్జాగా కొనసాగుతుంది. ఓబులాపూర్ గ్రామాన్ని ఆనుకుని ఉన్న గోదావరి నది లో ఏకంగా దారిని నిర్మించుకొని పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పట్టించుకోని నాథులే కరువయ్యారు. ంతేకాకుండా మొగిలిపేట, సంగెం శ్రీరాంపూర్ గ్రామాలలో కూడా గోదావరి నదిలోకి దారులు వేసుకొని ఇసుకను మెట్పల్లి ఇబ్రహీంపట్నం మండలాలకు అక్రమంగా తరలిస్తున్న అడ్డుకునే అధికారులే కరువయ్యారు. ఇలా ఇసుకలోడుతో రోడ్డు ఎక్కుతున్న ట్రాక్టర్లు అతివేగంగా వస్తుండడంతో వాహనదారులు బయభ్రాంతులకు గురవుతున్నారు.అధికారులు ఇప్పటికైనా తమవిధి నిర్వహణను బాధ్యతగా వ్యవహరించి ఇసుక రవాణాలను అడ్డుకోవాలని స్థానికులు, ప్రయాణికులుకోరుతున్నారు.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/బుగ్గారం :** బుగ్గారం మండలంలోని శేఖల్ల గ్రామము లో సోమవారం రోజున వ్యవసాయ అధికారులు రైతులకు వర్షాకాలం సాగు చేయడానికి విత్తనాలలో పాటించాల్సిన సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి తెలిపారు. ఇందులో భాగంగా రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే ప్యాకెట్ పైన కంపెనీ లేబుల్, గడువు కాల పరిమితి చూసి కొనుగోలు చేయవలెనని అన్నారు. అలాగే పంట సాగు మొదల నుండి పంట పూర్తయ్యే వరకు అట్టి రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. దీని ద్వారా రైతులకు నకిలీ విత్తనాల నుండి రక్షణ పొందవచ్చు. రైతులు ఆధికృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, అంతే తప్ప బయటి వ్యక్తులు అమ్మితే తీసుకోకూడదు. బయట వ్యక్తులు లూజు విత్తనాలను ప్లాస్టిక్ కవర్లలో లేదా గుడ్డ సంచులలో నకిలీ విత్తనాలను అమ్మే ఆస్కారం ఉందన్నారు. కావున రైతులు అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ వ్యవసాయ అధికారి రాంచంద్రం, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ యాదవ్

**ప్రజాపక్షం/హుజురాబాద్:** హుజురాబాద్ కు చెందిన గండు ప్రశాంత్ యాదవ్ ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. తన ఎంపికకు కృషి చేసిన ఎన్ఎస్‌యుఐ, ఏ ఐ సి సి ఇంచార్జ్ కన్హయ్య కుమార్, జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, రాష్ట్ర ఇంచార్జ మహమ్మద్ ఫహద్, ప్రతిక్ సింగ్, జిల్లా ఇంచార్జ నిరంజన్, జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు తనకు ప్రత్యేకంగా పరోక్షంగా సహకరించిన నియోజకవర్గ నాయకత్వానికి కృతజ్ఞుడనై ఉంటానన్నారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన పదవిని సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరాడుతానని అన్నారు.

# ముగిసిన దోస్త్ క్రీడలు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పల్లె ప్రకృతివనంలో ఏర్పాటు చేసిన వాలీబాల్,కబడ్డి క్రీడలు ఆదివారం ముగిశాయి,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు ముగించిన తర్వాత ప్రథమ,ద్వితియ,తృతియ బహుమతులు ఇస్తామని పోలీసులు ప్రకటించారు.విజేతలకు గెలుపొందిన వారికి షీల్డ్స్.మెమెంటోలను అందచేశారు.కబడ్డి జట్టు మొదటి బహుమతి అల్మాస్‌పూర్,,ద్వితియ బహుమతి దుమాల వాలీబాల్‌లో మొదటి బహుమతి రాచర్ల బొప్పాపూర్,ద్వితియ బహుమతి దుమాల జట్టు విజయం సాధించగా ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రథమ,ద్వితియ బభుమతులు అందించారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ పోలీసు బృందం క్రీడాకారులు ఉన్నారు.

# విత్తన కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ కౌటాల :** రైతులు విత్తన కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తనాల ప్యాకెట్లపై లేబుల్, ప్యాకింగ్ తేదీ, గడువు తేదీ, లాట్ నంబర్, బ్యాచ్ నంబర్, విత్తన పరిశీలన తేదీలను చూసి కొనుగోలు చేయాలని ఎఇఒ అంజన్న అన్నారు. సోమవారం మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో రైతులుకు విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవలిసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లులను తీసుకోవాలని, బిల్లుపై దుకాణం యజమాని సంతకం ఉండేలా చూసుకోవాలని, తీసుకున్న బిల్లులను పంట చేతికి వచ్చే వరకు భద్రపర్చుకోవాలన్నారు. బిల్లు భద్రపర్చుకోవడం వల్ల పంటనష్టం వాటిల్లితే సంబంధిత కంపనీ నుండి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, మహిళలు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో రికార్డులు పరిశీలన


**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి రికార్డులను పరిశీలించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెయింటెనెన్స్ చేసే రికార్డులను పరిశీలించారు. హెల్త్‌కు సంబంధించిన రికార్డులను సక్రమంగా రాసి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బేటీ బచావో... బేటీ పడావో అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/సారంగాపూర్:** మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మి దేవి పల్లి, పెంబట్ల గ్రామాలలో ఉన్న ఉపాధి హామీ పని చేసే కూలీలకు బేటి బచావో.. బేటి పడావో పథకంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్టు మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. అలాగే మహిళలకు ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఇంట్లో తల్లి దండ్రులను బాగా చూసుకోకపోయిన 14567 నెంబర్‌కు ఫోన్ చేయాలని, వికలాంగులకి పింఛన్, సదరం సర్టిపికేట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్నా కూడా టోల్ ఫ్రీ నెంబర్‌లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం గౌతమి జెండర్ స్పెషలిస్టు హేమశ్రీ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ మహిళలు, పురుషులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాల్వలో పసికందు మృతదేహం...



**ప్రజాపక్షం / మెట్ పల్లి:** పట్టణంలో మినీ అంబేద్కర్ స్టేడియం ప్రక్కన ప్రధాన మురికి కాలువలో, సోమవారం ఓ పసికందు మృతదేహం లభ్యమయింది. ఆ పసికందు మృతదేహం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ పసికందు మృతదేహాన్ని అవాచిత గర్భంతోనే ప్రధాన మురికి కాలువ కావడంతో నీటి ప్రహంతో ఎక్కడ నుండి అయినా కోట్టుకు వచ్చిందా ఎవరైనా మురికి కాలువలో పడేశారా. స్థానిక వార్డు ప్రజలు అనమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ నుంచి బహిష్కరించాలి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** వాస్తవాలు బయట పెడుతాననే ఉద్దేశ్యంతోనే కెసిఆర్ కుటుంబం తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నరసింగారావు పేర్కొ న్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారానికి సంబంధించి మాజీ ఇంటలిజెన్స్ ఐజి రాధాకిషన్‌రావు ఇచ్చిన వాంగ్మూలంలో తన ఫోన్‌ను ట్యాపింగ చేయడం పట్ల ఆయన స్పందించారు. కరీంనగర్ డిసిసి కార్యాల యంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన సమాచారాన్ని తెలుసుకుని ఎక్కడికక్కడ అడ్డంకులు సృష్టించారని తెలిపారు. నాడు కెసిఆర్ కుటుంబానికి కారులో డీజిల్ పోసుకునే పరిస్థితి లేదని, నేడు లక్షల కోట్ల రూపాయ లకు ఎదిగినారన్నారు. తనపై పోటీ చేసిన డా.సంజయ్ కెసిఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడని, అతడు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడ భూములు దొరికితే అక్కడ దోచుకున్నారన్నారు. హరీష్‌రావు, కెటిఆర్, కెసిఆర్ తన ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులని ఆరో పించారు. వీరిపై రాష్ట్ర ప్రభుత్వా నికి, డిజిపికి ఫిర్యాదు చేస్తామ న్నారు. ఎన్నికల సమయంలో విపరీ తంగా డబ్బులు పంచి ఓటర్లను ప్రభావితం చేశారని, భూదందాలో కోట్ల రూపాయలు తిన్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ నుంచి బహిష్కరించాలని కోరారు. కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని కొంపముం చిందన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు, బానోతు శ్రావణ్ నాయక్, రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి తదితరులున్నారు.

## భూ ఆక్రమణదారుడు గుర్రం రాజిరెడ్డిపై సస్పెక్ట్ షీట్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీ దేవిపల్లికి చెందిన గుర్రం రాజిరెడ్డి (45) అక్రమంగా భూ ఆక్రమణ లకు పాల్పడి పలు కేసుల్లో నిందితుడిగా ఉండ డమే గాకుండా వివిధ నేరాల్లో సైతం చురుకుగా ఉంటున్నాడని పోలీసులు గుర్తించారు. శాంతి భద్రతల దృష్ట్యా అతనిపై చట్టపరంగా సస్పెక్ట్ షీట్ తెరిచే అవసరమున్నదని కొత్తపల్లి ఎస్సై సాంబ మూర్తి అభ్యర్థన మేరకు కరీంనగర్ రూరల్ ఇన్స్ పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్ సిఫారసు చేశారు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ నిందితుడు గుర్రం రాజిరెడ్డిపై సస్పెక్ట్ షీట్ తెరి చారు. అట్టి ఉత్తర్వులు సోమవారం వెలువడ్డాయి. నేరస్థుడైన గుర్రం రాజిరెడ్డి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కదలికలను గమనించాలని కొత్తపల్లి ఎస్సైని రూరల్ ఏసిపి ఆదేశించారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పై నిరాధార ఆరోపణలు సరికాదు



**ప్రజాపక్షం/వీణవంక:** హుజురాబాద్ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిచ్చు పెడుతున్నా రంటూ కొందరు పనికట్టుకుని ఆరోపించడం సరి కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతల శ్యాం సుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల హుజు రాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ విషయంలో కొంత మంది జమ్మికుంటలో విలేకర్ల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ బల్మూ రికి ఎలాంటి సంబంధం లేదన్నారు. గత ఉప ఎన్నికల సమయంలో పార్టీ ఆదేశిస్తే తూచ తప్ప కుండా హుజురాబాద్ నుంచి పోటీ చేయడం జరి గిందని, ఆ సందర్భంలో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీ ఎన్నికల ఇంచార్జుల సమావే శాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు తిరుగుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టార న్నారు. కాంగ్రెస్‌కు విధేయులుగానే ఉన్నారు తప్ప ఎవరికీ వైరుధ్యం కాదన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకో వడం మంచిది కాదన్నారు. పార్టీ అధిష్టానం పరిశీ లిస్తుందని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

## బిసిజి టికా పై జిల్లా స్థాయి శిక్షణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో ఉన్న పెద్దలంద రికీ బీసీజి టీకా అందించేందుకు సిబ్బందికి జిల్లా శిక్షణ అందించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అధ్య క్షంలో ఎన్టిపిసి లోనే మిలీనియం హాల్ లో పెద్దలకు టీబీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు , పర్యవేక్షణ అధి కారులకు, ఆశ నోడల్ పర్సన్, టీబీ నోడల్ పర్సన్స్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వాక్సిన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరెవరికి ఇవ్వా లనేది ఇంటింటి సర్వే ఆధారంగా గుర్తిస్తున్నామని అన్నారు.అనంతరం డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్స్ డా .విష్ణు, డా.అతుల్ నజీమ్, స్టేట్ టి.బి. కోఆర్డినేటర్ డా.ఆదిత్య,ఎం.ఎస్.ఎచ్ శ్రీ రాజేశ్వర్ లు, వైద్యు లకు,వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా బీసీజీ వాక్సిన్ అర్హులను గుర్తించి, క్షయ వ్యాధి నివారణ లో ఈ వాక్సిన్ విజయవంతం పై అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పి.కృపా బాయి, డా.కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/మంథని:** మంథని పట్టణంలోని గంగా పురి,లైన్‌గడ్డ ఏరియాల్లో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో నిల్వ ఉన్న 20క్వింటాళ్లు, లైన్‌గడ్డలో అక్రమంగా తర లించేందుకు సిద్ధంగా వాహనంలో ఉన్న 40క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్ పోలీసులు పట్టుకు న్నారు. మంథని పట్టణంలోని లైన్‌గడ్డ నుంచి అక్ర మంగా పీడీఎస్‌బియ్యం తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేయగా ట్రాలీలో తరలించేందుకు సిద్ధంగా ఉన్న 40క్వింటాళ్ల బియ్యంను పట్టుకున్నారు. ఈ బియ్యం లైన్‌గడ్డకు చెందిన సయ్యద్ అస్లాంకు చెంది నవిగా గుర్తించారు. ఈ బియ్యం మంథనికి చెందిన రావర్ల రమేష్‌కుచెందినవిగా గుర్తించామని, రెండు చోట్ల పట్టుకున్న 60క్వింటాళ్ల బియ్యం, ట్రాలీని మంథని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం



**ప్రజా పక్షం/రామగిరి :** ధరణి సమస్యలు ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ అన్నారు. సోమవారం రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ధరణిపై సమీక్ష నిర్వహించారు. మంథని మండలంలో 95 దర ఖాస్తులు, రామగిరి లో 10, కమాన్ పూర్ లో 30, ముత్తారంలో 6 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. నాలా విత్ అవుట్ పీ.పీ.బి, టీ.ఎం 33, పాస్ బుక్ కరెక్షన్, పేరు మార్పులు, కోర్టు కేసులు కలెక్టర్ నుండి ఆర్డీవో పరి ధిలోకి వచ్చాయని, గ్రీవెన్స్ ల్యాండ్ మ్యాటర్స్ (జీ.ఎల్.ఎం) తహసీల్దార్ పరిధిలోకి చేర్చడం జరిగింది అని తెలిపారు. జాతీయ రహదారి భూసేకరణ పై రివ్యూ చేశారు. కుల,నివాస సర్టిఫికెట్ లు ఎప్పటికప్పుడు విచా రణ జరిపి జారీ చేయాలని ఆర్డీఓ సూచించారు. అక్ర మంగా మైనింగ్ ,మట్టి తరలింపులపై నిఘా ఉంచ న్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బోర్కార్ రామచం దర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పొనగంటి సంపత్, ఆర్.ఐ పొట్ట రాజబాబు, అర్.నిహారిక పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/చందుర్తి :** గజం స్థలం వివా దంలో ఒకరు మరొకరిపై దాడి చేసిన ఘటన మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతి అదే గ్రామానికి చెందిన సిర్రం శ్రీనివాస్ కి చెందిన స్థలాన్ని కొన్ని సంవత్సరాల క్రితం కొనుగోలు చేశాడు. ఆ స్థలానికి సంబం ధించి గజం జాగా వద్ద ఏర్పడిన వివాదం దాదాపు గత నాలుగు సంవత్సరాలుగా నడుస్తోంది. సోమవారం ఉదయం ఈ స్థలానికి చెందిన గొడవగా మారడంతో సిర్రం శ్రీనివాస్ కర్రతో బొజ్జ తిరుపతి అతని కుమారుడు నవీన్ పై దాడి చేశాడు. ఈ దాడిలో తిరుపతి తల కి గాయం అయ్యి రక్తస్రావం అవ్వగా అతడిని వైద్య చికిత్స నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుడి భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రభుత్వ కళాశాలలు నాణ్యమైనవి



**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందజేస్తున్నా మని, పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కోరుతూ ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని మల్యాల, నరసింగా పూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ కళాశాలలో విద్యార్థులకు అందజేస్తున్న వసతులను గురించి వివరించారు. ఇటీవల వెలువ డిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించారని, కళాశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఖని మెడికల్ కళాశాల కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గోదావరిఖని మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మాణం చేస్తున్న ప్రాంతంలో ఎలాంటి భద్రత, రక్షణ చర్యలు చేపట్టకుండా ప్రజల ప్రాణాలు పోయే విధంగా చేలగాట మాడుతు న్నారని పెద్దపల్లి జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి (ఏఎల్ఓ) రామ్మో హన్ డిహెచ్‌పిఎస్ నాయకులు జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్ లో సోమవారం రోజున దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజా రత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్, రామగుండం నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, జిల్లా నాయకులు బోద్దుల రమేష్ గార్లు కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు కూడా సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ చేసి మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేసే లాగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## జోరుగా నకిలీ విత్తనాల దందా



**ప్రజాపక్షం/సిర్పూర్‌టి:** సిర్పూర్ టి మండలం లోని భూపాలపట్నం గ్రామ శివారులో 20 కిలోలు (రు. 50,000 విలువ గల) నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న సిర్పూర్ (టి) పోలీస్‌లు. జిల్లా లోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారన్న పక్కా సమాచారం మేరకు సిర్పూర్ టి పోలీస్ లు సోమవారం ఉదయం భూపాలపట్నం గ్రామ శివారు ప్రాంతంలో 20 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగింది. అనుమానస్పదంగా నడుచుకుంటూ వస్తుండగా అతడిని తనిఖీ చేసి అతని వద్ద 20 కిలోలు (రు. 50,000 విలువ గల) నకిలీ పత్తి విత్తనాలతో పాటు విత్తనాలను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

## ఆర్మీచాయ్ వాలాను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం మధురానగర్ చౌర స్తాలో సయ్యద్ హైదర్‌కు చెందిన ఆర్మీ చాయ్ వాలా నూతన కేఫ్‌ను సోమవారం చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి కాఫీ తాగుతూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మండల బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య కరుణాకర్, రోమాల రమేష్, బూరుగు గంగన్న, జాగీరపు శ్రీనివాస్ రెడ్డి, వంగల పరంధాములు, రేండ్ల శ్రీనివాస్, కరీం, తదితరులున్నారు.

# శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి:** దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయని జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు



భారత శిక్షా స్మృతి (ఐపిసి), 1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 లను రీప్లేస్ చేయనున్నాయన్నారు. మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా చట్టాలను నవీకరించబడ్డాయని తెలిపారు. నూతన చట్టాలపై డిసిఆర్‌బి సిఐ రమేష్, ఎస్‌బి ఎస్‌ఐ రామ కృష్ణ, ఎఎస్‌ఐ జమీల్ పాషా తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొంది ఇక్కడ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారని వెల్లడించారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని నలుగురు సిఐలు, ఆరుగురు ఎస్‌ఐలు, 10 మంది ఎఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుల్, పదిమంది పోలీస్ కానిస్టేబుల్ కలిపి మొత్తం 40 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విడుదల వారీగా జిల్లాలోని మొత్తం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

## మహిళల రక్షణ కోసమే షీ టీంలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** మహిళలకు రక్షణ కల్పించడం కోసం షీ టీంలు పని చేస్తున్నాయని షీ టీం సభ్యులు శ్రీలత, స్వప్న పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురైనట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని, షీ టీం ఆసిఫాబాద్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎం. ప్రకాష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి..



**ప్రజాపక్షం/కడెం:** అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కడెం మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధా సూచించారు. కడెం మండలంలోని ఉడుంపూర్,లంబాడీ తండాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లను వారు సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందజేయాలని ఆదేశించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు బాలామృతం, గుడ్లును పంపిణీ చేశారు.

## ఐటీ శాఖ మంత్రిని మర్యాదపూర్వకలసిన జిల్లా కార్యదర్శి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సోమవారం రోజున హైద్రాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ,రాష్ట్ర శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తెలిపారు.

## విత్తనాలు కొనుగోలు రైతులకు అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వానాకాలంలో రైతులు విత్తనాలు కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గొల్లపల్లి, గుంజపడుగు, ఇబ్రహీం నగర్, భీమ్‌రాజ్‌పల్లి, గోవిందుపల్లి, అబ్బాపూర్, రాఘవపట్నం, గంగాదేవి పల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల ఏఈవోలు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు విత్తన సంచులు లూజుగా ఉన్నవి కొనరాదని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. తీసుకున్న రసీదు మీద విత్తన కంపేని పేరు, రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ రేటు ఉండాలని అన్నారు. తీసుకున్న రసీదు పంట కాలం




అయిపోయే వరకు భద్రపరుచుకోవాలన్నారు. వరి రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ వేయాలని తద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అశ్విని, గంగాధర్ నాయక్, శ్రీహరి, అలేఖ్య, వంశీ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలో గీత కార్మికుల ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయని, గీత కార్మికులను పట్టించుకోవడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఆరోపించారు. వందలాది మంది గీత కార్మికులు తాటి చెట్టు పై నుంచి కింద పడుతున్నారని, ఇరుకుల్ల గ్రామానికి చెందిన బుర్ర తిరుపతిగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాటి చెట్టుపై నుంచి పడి కాలు విరిగి గాయాలపాలైన బుర్ర



తిరుపతి గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాను వెంటనే చెల్లించాలన్నారు. లేని పక్షంలో గీత కార్మికులతో గ్రామగ్రామాన సంఘటితపరిచి ఉద్యమిస్తామని ముత్యం శంకర్ గౌడ్ హెచ్చరించారు.

## నాసిరకం విత్తనాలు ఎరువులతో మోసపోవద్దు

**ప్రజా పక్షం/ కాగజ్ నగర్ రూరల్ :** రైతులు నాసిరకం విత్తనాలు ఎరువులు కొని మోసపోవద్దు ఎఇఒ సృజన సూచించారు. సోమవారం కాగజ్ నగర్ మండలం మాలిని క్లస్టర్ లోని వంజరి గ్రామ రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తుల గురించి వివరించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా విడి గింజలు నాసిరకం విత్తనాలు, నాసిరకం మందులు తీసుకోవద్దని అన్నారు. కొన్న ప్రతీ వస్తువుకు తప్పకుండా రశీదు తీసుకోవాలి అని, రైతులకు పంట పొలాల్లో ఏమైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా



గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలాన్నారు. ప్యాక్ చేసిన, లేబుల్ చేసిన విత్తనాలను మాత్రమే కొనాలని, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి:** గిరిజన విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ కుష్బూ గుప్తా అన్నారు. ఆసిఫాబాద్ మండలం వట్టి వాగు గిరిజన సంక్షేమ దిశ మోడల్ పాఠశాలలో భారత్ దేకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త సోమవారం లాంచనంగా ప్రారంభించారు. శిబిరం నిర్వహణకు మంచి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసిఒ పి.




ఉద్ధవ్, ఎటిడిఒ క్షేత్రయ్య, ఎస్‌సిఆర్‌పి రాథోడ్ రవీందర్ భారత్, ఎన్‌జిఒ సంస్థ వాలింటర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారాం, డిఆర్‌పి వామన్ రావు, కాంట్రాక్టర్ టీచర్స్ రవి, సురేష్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాతో జీవనోపాధి కోల్పోతున్న ఓనర్లు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** హద్దు అదుపు లేకుండా కొంతమంది రాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుకను రవాణా చేయడం వలన జీవనోపాధిని కోల్పోతున్నామని శ్రీరాంపూర్ ట్రాక్టర్స్ ఓనర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ గత రెండు వారాల నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తూ తాళ్లపల్లి, సింగాపూర్, సీతారాం పల్లి, నస్పూర్, రామారావు పేట నుండి రాత్రిపూట ఇసుక రవాణా చేస్తూ ట్రాక్టర్ ఓనర్లకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని తమ బాధను వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణా వలన ఆన్ లైన్‌లో ట్రిప్పులు రాకపోగా మేము ఉపాధి కోల్పోతున్నామని అన్నారు. ఇప్పటికైనా అక్రమ రవాణా విషయంలో అడ్డుకట్ట వేసి మాకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు పాల్గొన్నారు.

## సాగుకు రైతన్నలు సన్నద్ధం.. వరి, పత్తి పంటలకు ప్రాధాన్యం



**ప్రజాపక్షం/ముత్తారం:** దుక్కులు దున్నే పనిలో రైతులు వానకాలం సాగుకు సమాయత్తమవుతున్నారు. మరికొన్ని రోజుల్లో రుతుపవనాలు వచ్చే అవకాశం ఉండడంతో సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. వేసవి దుక్కులు దున్నిస్తే పంటల సాగుకు అన్ని విధాలా ప్రయోజనముంటుందని రైతు లు భావిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, లక్కారం, సీతంపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల రైతులు ట్రాక్టర్లతో దుక్కులు దున్నించి, భూములను సాగుకు సిద్ధం చేస్తున్నారు. అలాగే సాగుచేసిన భూముల్లో జీలుగా విత్తనాలు చల్లుతున్నారు. రైతులు తమ పంటలకు సంబంధించిన విత్తనాలను సైతం కొనుగోలు చేసుకుని సాగుకు పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు.

## వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ




**ప్రజాపక్షం/కొత్తపల్లి:** వీరబ్రహ్మేంద్ర స్వామి వయోవృద్ధుల ఆశ్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వృద్ధులకు ఉచిత బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందును వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. అస్వస్థతకు గురైతే తమను సంప్రదించాలని కోరారు. అనంతరం వృద్ధులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణరెడ్డి, కోశాధికారి శ్రీహరిరెడ్డి, సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి ప్రసాద్ గౌడ్ తెలిపారు. జీలుగా 30కిలోల బస్తా ధర 1116 రూపాయలు కాగా, నల్ల పారదాలు 18 నుండి 24 సైజు 1600 రూపాయల ధరకు లభిస్తుందన్నారు. ముత్తారం మండల పరిధిలోని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఈవో ప్రసాద్ తెలిపారు. అలాగే రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులతో సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.